

విజేతకు కారు తాళం అందజేస్తున్న ఎఫ్ఎన్‌సీసీ నిర్వాహకులు

ఎఫ్ఎన్‌సీసీలో బంపర్ తంబోలా

బంజారాహిల్స్, జూన్ 2 (ఆంధ్రజ్యోతి): ఫిలింనగర్ కల్చరల్ సెంటర్‌లో కాలనీ వాసుల కోసం ఆదివారం బంపర్ తంబోలా నిర్వహించారు. తంబోలాలో గెలిచినా వారికి ఐదు ఆల్టో కార్లు, సెలెరియో, టాటా టియాగో, టయోట గ్లాంజా, బంపర్ ప్రైజ్ మెర్సిడెస్ బెంజ్ ఎ క్లాస్ అందజేశారు. విజేతలకు నందమూరి వసుంధర, ఎఫ్ఎన్‌సీసీ సెక్రటరీ ముళ్ళపూడి మోహన్, వైస్ ప్రెసిడెంట్ తుమ్మల రంగారావు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సభ్యులు కాజా సూర్యనారాయణ, శైలజ జుజాల, బాలరాజు, గోపాలరావు, ఏడిద రాజా, మోహన్ వడ్లపట్ల, సామ ఇంద్రపాల్ రెడ్డి, తంబోలా కమిటీ సభ్యులు స్వరూప, చేతన, రోహిణి, శైలజ, హకీమ్ పాల్గొన్నారు.



విద్యార్థులకు మెడల్స్, సర్టిఫికెట్లు అందజేసిన కళ్లెం శ్రీనివాస్ రెడ్డి, కోచ్ అనిల్ తయ్యప్ప తదితరులు

పట్టుదల ఉంటే ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చు

ఎర్రగడ్డ, జూన్ 2 (ఆంధ్రజ్యోతి): పట్టుదల ఉంటే ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చని ప్రముఖ సంఘ సేవకుడు కళ్లెం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఉచిత వేసవి శిక్షణ శిబిరాలు ముగిసిన సందర్భంగా ఎర్రగడ్డలోని జీటీఎస్ గ్రౌండ్‌లో ఆదివారం విద్యార్థులకు మెడల్స్ సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కోచ్ అనిల్ తయ్యప్ప ఆధ్వర్యంలో ఏప్రిల్ 15 నుంచి మే 31వ తేదీ వరకు ఎర్రగడ్డ జీటీఎస్ గ్రౌండ్‌లో విద్యార్థులకు ఉచిత వేసవి శిక్షణ శిబిరాలను నిర్వహించినట్లు తెలిపారు. వాలీబాల్, ఫుట్‌బాల్, రన్నింగ్, క్రికెట్, త్రో బాల్, కోకో, కుస్తీ పోటీలు తదితర క్రీడా విభాగాల్లో శిక్షణ ఇచ్చినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో లయన్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఐసీఏఐ మేనేజింగ్ కమిటీ చైర్మన్‌గా డాక్టర్ లావణ్య



అమీర్‌పేట, జూన్ 2 (ఆంధ్రజ్యోతి): ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా (ఐసీఏఐ) హైదరాబాద్ చాప్టర్ మేనేజింగ్ కమిటీ చైర్మన్‌గా సీఎంఏ డాక్టర్ లావణ్య కందూరి ఎన్నికయ్యారు. సంస్థకు రెండు దశాబ్దాలుగా సేవలందిస్తున్న డాక్టర్ లావణ్య 2024-2025 వార్షిక సంవత్సరానికి చైర్మన్‌గా వ్యవహరించనున్నారు. కార్పొరేట్ సెక్టార్, అకడమిక్స్ విభాగంలో ఆమె విశేష సేవలందించారు. లావణ్య ప్రస్తుతం మాన్సస్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్, స్కూల్ ఆఫ్ బిజినెస్ మేనేజ్‌మెంట్‌కు చైర్‌పర్సన్, డీన్‌గా వ్యవహరిస్తున్నారు. ఐసీఏఐ హైదరాబాద్ చాప్టర్‌కు ఆఫీస్ బేరర్లుగా ఎన్నికైన వారిలో వైస్ చైర్మన్‌గా సీఎంఏ డాక్టర్ వెంకట రాంబాబు, కార్యదర్శిగా ఖాజా జలాలుద్దీన్, కోశాధికారిగా సీఎస్ కీర్తి అగర్వాల్, సభ్యులుగా హిమ విద్య సంగవరపు, బాలకృష్ణ, ఎల్ఎన్ శృతి, గణేష్ ఉషారాణి ఉన్నారు.

కళింగ కల్చరల్ హాల్‌లో జాతీయ పట్టు వస్త్ర ప్రదర్శన



ఉత్పత్తులను ప్రదర్శిస్తున్న వర్ధమాన నటి రాధిక రాయవరపు

బంజారాహిల్స్, జూన్ 2 (ఆంధ్రజ్యోతి): గ్రామీణ హస్తకళా వికాస్ సమితి నేతృత్వంలో బంజారాహిల్స్ రోడ్ నంబర్ 12లోగల కళింగ కల్చరల్ హాలులో ఏర్పాటైన జాతీయ పట్టు వస్త్ర ప్రదర్శనను వర్ధమాన నటి రాధిక రాయవరపు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. భారతీయ సంస్కృతిలో సిల్క్, హ్యాండ్లూమ్ వస్త్ర ఉత్పత్తులకు ఎంతో ప్రత్యేకత ఉందనీ, నేటికీ వాటిపై వన్నె తగ్గలేదన్నారు. నేటి తరం యువత కూడా హ్యాండ్లూమ్ ఉత్పత్తులను ఆదరిస్తోందన్నారు. నిర్వాహకులు జయేష్‌కుమార్ గుప్తా మాట్లాడుతూ.. ఈ నెల 9వ తేదీ వరకు వస్త్ర ప్రదర్శన కొనసాగుతుందని, దేశంలోని 14 నగరాల నుంచి చేనేత కారులు, చేతి పని బృందాలు సిల్క్, హ్యాండ్లూమ్ చీరలు, డ్రెస్ మెటీరియల్ వంటి 50 వేల రకాల ఉత్పత్తులను అందుబాటులో ఉంచినట్లు చెప్పారు.



విజేతలకు బహుమతులు అందజేస్తున్న పల్స్ హార్ట్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రుల ఎండీ ఎంఎస్ఎస్ ముఖర్జీ

వైద్యులకు బ్యాడ్మింటన్ టోర్నమెంట్

మాదాపూర్, జూన్ 2 (ఆంధ్రజ్యోతి): పల్స్ హార్ట్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో వైద్యుల కోసం ఆదివారం బ్యాడ్మింటన్ టోర్నమెంట్ నిర్వహించారు. నగరంలో పలు ప్రాంతాలకు చెందిన వైద్యులు పాల్గొన్నారు. విజేతలకు పల్స్ హార్ట్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ ఎండీ ఎంఎస్ఎస్ ముఖర్జీ బహుమతులు అందజేశారు. నిరంతరం వృత్తిపరంగా ఒత్తిడితో ఉండే వైద్యుల్లో మానసిక ఉత్సాహాన్ని నింపేందుకే ఈ టోర్నమెంట్ నిర్వహించామని ఆయన తెలిపారు.



తన పుట్టిన రోజు సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్

ఉద్యమకారులకు సన్మానం



1969లో తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న మర్రి శశిధర్‌రెడ్డి తదితరులను బీజేపీ కార్యాలయంలో సన్మానించిన రాజ్యసభ సభ్యుడు డా. కె. లక్ష్మణ్
- బేగంపేట, ఆంధ్రజ్యోతి



సోమాజిగూడ సర్కిల్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం చేస్తున్న ఎమ్మెల్యే దానం నాగేందర్, కార్పొరేటర్ వనం సంగీతాయాదవ్



బంజారాహిల్స్ క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండాను ఎగుర వేసి వందనం చేస్తున్న మేయర్ గద్వాల్ విజయలక్ష్మి



జహీరానగర్ చౌరస్తాలో జాతీయ జెండాను ఎగురవేసిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పి. విజయారెడ్డి, నాయకులు శ్రీనివాస్‌యాదవ్, ధన్‌రాజ్‌రాథోడ్

ఘనంగా రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకలు

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకలు ఖైరతాబాద్, జూబ్లీహిల్స్, సనత్‌నగర్ నియోజకవర్గాల్లో ఆదివారం ఘనంగా జరిగాయి. ప్రభుత్వ, రాజకీయ పార్టీల కార్యాలయాలు, ప్రధాన కూడళ్లలో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా అమరవీరులకు నివాళులర్పించారు.

- ఖైరతాబాద్/జూబ్లీహిల్స్/సనత్‌నగర్ జోన్ బృందం, ఆంధ్రజ్యోతి



షేక్‌పేట మండల కార్యాలయంలో జెండాను ఎగురవేసిన తహసీల్దార్ అనితారెడ్డి



కృష్ణకాంత్ పార్క్ వద్ద జాతీయ జెండాను ఎగురవేసిన కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరమ్ సంస్థ జాతీయ కార్యదర్శి డాక్టర్ పీవీ రవిశేఖర్‌రెడ్డి



సైదాబాద్‌లో టీజీ ఈఆర్సీ కార్యాలయంలో నిర్వహించిన రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవంలో చైర్మన్ టి. శ్రీరంగారావు, టెక్నికల్ మెంబర్ మనోహర్ రాజు, బండారు కృష్ణయ్య



ఖైరతాబాద్‌లో దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతున్న సీఎండీ ముషారఫ్ ఫరూకీ



సైదాబాద్ సింగరేణి కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న సింగరేణి ఎండీ బలరాం



ఖైరతాబాద్‌లో బీసీ కమిషన్ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేసి వందనం చేస్తున్న బీసీ కమిషన్ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు



పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఏసీపీ ఎస్.మోహన్‌కుమార్



ఎన్టీఆర్ భవన్‌లో జాతీయ జెండాను ఎగురవేస్తున్న టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సామ భూపాల్‌రెడ్డి



వెంగళరావునగర్ టి-జంక్షన్ వద్ద జాతీయ జెండాను ఎగురవేసి వందనం చేస్తున్న బీజేపీ సీనియర్ నాయకుడు లంకాల దీపక్ రెడ్డి



జూబ్లీహిల్స్‌లోని అంబేడ్కర్ ఓపెన్ వర్సిటీలో రాష్ట్ర అవతరణ దినోత్సవంలో రిజిస్ట్రార్ ఎ.వి.ఆర్.ఎన్.రెడ్డి, అకడమిక్ డైరెక్టర్ పుష్పా చక్రపాణి తదితరులు



రహ్మత్‌నగర్ జాతీయ జెండాను ఎగురవేసి వందనం చేస్తున్న కార్పొరేటర్ సీఎన్ రెడ్డి తదితరులు



ఎస్ఆర్‌నగర్‌లో జాతీయ జెండాను ఎగురవేసిన మాజీ కార్పొరేటర్ శేషుకుమారి



నిమ్స్‌లో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న డైరెక్టర్ డాక్టర్ నగరి బీరప్ప



గన్‌పార్క్‌లో అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే కె. ప్రసూన



ఎర్రగడ్డ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అమరవీరులకు నివాళులర్పిస్తున్న హైదరాబాద్ సౌత్ జిల్లా రిజిస్ట్రార్ ఎం. రవీందర్‌రావు, జాయింట్ సబ్ రిజిస్ట్రార్ ఎస్. సహదేవ్, పోలీసు అధికారులు



ఎర్రగడ్డ హేమావతి నగర్‌లో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న కాంగ్రెస్ పార్టీ నగర ప్రధాన కార్యదర్శి దూడల రవిగౌడ్, ఉపాధ్యక్షుడు మొహమ్మద్ మోసిన్ ఖురేషి

రుద్రా జెమ్స్ ఎన్ డైమండ్ షోరూం ప్రారంభం

బంజారాహిల్స్, జూన్ 2 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ రుద్రాక్ష నిపుణుడు పాండురంగారావు జూబ్లీహిల్స్ రోడ్డు నంబరు 36లో రుద్రాజెమ్స్ ఎన్ డైమండ్ షోరూంను అందుబాటులోకి తీసుకొచ్చారు. షోరూంను రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్‌కుమార్, హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి మాధవీలత ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రుద్రాక్ష ఆధ్యాత్మిక భావన పెంచడంతోపాటు మానసిక ప్రశాంతత చేకూరుస్తుందన్నారు. చాలామంది జాతక రీత్యా కొన్ని ప్రత్యేకమైన రాళ్లు ధరిస్తుంటారని, అయితే వీటి విషయంలో మోసాలు కూడా జరుగుతుంటాయన్నారు. రుద్రాక్ష, రత్నాలు వంటి వాటి విషయంలో పాండురంగారావు సుమారు 30 సంవత్సరాలుగా సేవలందిస్తున్నారని గుర్తు చేశారు. మాధవీలత మాట్లాడుతూ.. రుద్రాక్ష, రత్నాలకు సంబంధించి ప్రత్యేక షోరూంను అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఎస్వీ డైమండ్స్ ఎండీ రాం, జస్టిస్ ఈశ్వరయ్య, సినీ ప్రముఖులు హను రాఘవపూడి, జేకే భారవి, మిస్సెస్ ఇండియా రన్నరప్ ప్రీతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



షోరూంను ప్రారంభించిన మంత్రి దామోదర రాజనర్సింహ; చిత్రంలో నిర్వాహకుడు పాండురంగారావు తదితరులు

సాటివారికి సహాయం చేసినప్పుడే జీవితానికి సార్థకత

అమీర్‌పేట, జూన్ 2 (ఆంధ్రజ్యోతి): సాటి వారికి సహాయం చేసినప్పుడే మానవ జీవితానికి సార్థకత చేకూరుతుందని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. బీకేగూడలో శ్రీనివాస సమాజ సేవా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 50 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమం సందర్భంగా ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఆకలితో అలమటిస్తున్న వారికి అన్నం పెట్టాలనే సంకల్పంతో 2011 సంవత్సరం నుంచి దాతల సహకారంతో సీనియర్ సిటిజన్స్ అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారని అన్నారు. ఏప్రిల్ 10న ప్రారంభించిన అన్నదాన కార్యక్రమంలో భాగంగా ప్రతిరోజూ సుమారు 300 మంది ఆకలి తీర్చడం గొప్ప విషయం అన్నారు. సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సీనియర్ సిటిజన్లను అభినందించారు. సనత్‌నగర్ సీనియర్ సిటిజన్స్ నిర్వహించే సేవా కార్యక్రమాలకు ఇప్పటి వరకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ వచ్చానని, ఇకముందు కూడా అందిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం నిర్వాహకులు, దాతలను తలసాని సన్మానించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ శేషుకుమారి, డివిజన్ అధ్యక్షుడు కొలను బాల్‌రెడ్డి, శ్రీనివాస సమాజ సేవా చారిటబుల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ పార్థసారధి, కృష్ణారెడ్డి, సీనియర్ సిటిజన్స్ అధ్యక్షులు మాణిక్‌రావ్ ఠాగూర్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

బైక్ రేస్ నిర్వహిస్తున్న వారిపై కేసు

- 50 స్పోర్ట్స్ బైక్‌లు సీజ్

రాయదుర్గం, జూన్ 2 (ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలిలో కోహినూర్ హోటల్ రోడ్డులో బైక్‌రేస్ నిర్వహిస్తున్న వారిపై రాయదుర్గం పోలీసులు శనివారం రాత్రి దాడి చేశారు. సుమారు 50 స్పోర్ట్స్ బైక్‌లను సీజ్ చేశారు. బైక్‌రైడర్స్‌పై కేసు నమోదు చేశారు.



పోలీసులు అదుపులోకి తీసుకున్న బైక్ రైడర్స్, సీజ్ చేసిన స్పోర్ట్స్ బైక్‌లు

భార్య కాపురానికి రాలేదని భర్త ఆత్మహత్య

యూసుఫ్‌గూడ, జూన్ 2 (ఆంధ్రజ్యోతి): భార్య కాపురానికి రాలేదని మనస్తాపం చెందిన ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. మధురానగర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రహ్మత్‌నగర్ సంతోష్‌గిరి ప్రాంతానికి చెందిన షేక్ షరీఫ్‌కు బోరబండ నివాసి తబసుమ్‌తో తొమ్మిదేళ్ల క్రితం వివాహం అయింది. వీరికి ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. షరీఫ్ మద్యం తాగి భార్య, పిల్లలను తరచూ కొడుతున్నాడు. దీంతో భార్య ఇటీవల పిల్లలను తీసుకొని పుట్టింటికి వెళ్లింది.

షరీఫ్ శనివారం రాత్రి భార్యకు వాట్సాప్‌లో ఇంటికి రావాలని, రాకపోతే ఆత్మహత్య చేసుకుంటానని, రేపు నేను కనిపించనని మెసేజ్ పెట్టాడు. అర్ధరాత్రి ఫ్యాన్‌కు ఉరేసుకున్నాడు. ఆదివారం మధ్యాహ్నం తల్లి షమీమ్ అతడి గదికి వెళ్లి చూడగా ఫ్యాన్‌కు వేలాడుతూ ఉండడంతో చుట్టుపక్కల వారి సహాయంతో కిందకు దించారు. షమీమ్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రేమించానన్నాడు.. మోసం చేసి ముఖం చాటేశాడు

యూసుఫ్‌గూడ, జూన్ 2 (ఆంధ్రజ్యోతి): ప్రేమించానని ఓ యువతిని మోసం చేసి ముఖం చాటేశాడో యువకుడు. పోలీసుల కథనం ప్రకారం.. జవహర్‌నగర్‌లో నివసిస్తున్న రాజ్‌కుమార్ మూడేళ్లుగా మీ-సేవలో పనిచేస్తున్నాడు. ఆ సమయంలో మీసేవకు వచ్చిన ఓ యువతితో అతడికి పరిచయం ఏర్పడింది. ప్రేమించానని చెప్పడంతో ఆమె అంగీకరించింది. ఈ విషయం ఇరువురి ఇళ్లలో తెలిసినా ఎవరూ వ్యతిరేకించలేదు. రాజ్‌కుమార్ ఉద్యోగం పోయింది. పెళ్లి చేసుకుందామని యువతి అడగగా.. ఉద్యోగం వచ్చిన తరువాత అంటూ కాలయాపన చేస్తూ తప్పించుకు తిరుగుతున్నాడు. మోసపోయానని గ్రహించిన యువతి మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఫోన్ కోసం కత్తితో దాడి

యూసుఫ్‌గూడ, జూన్ 2 (ఆంధ్రజ్యోతి): ఫోన్ కోసం ఇద్దరు వ్యక్తులు ఓ వ్యక్తిపై కత్తితో దాడి చేశారు. మధురానగర్ పోలీసుల కథనం ప్రకారం.. వెంగళరావునగర్‌లో నలందా కళాశాలలో పి. జాషువా కుమార్ పనిచేస్తున్నాడు. ఆదివారం కాలేజీ ఎదుట కూర్చొని ఉండగా ఇద్దరు వ్యక్తులు వచ్చి ఫోన్ కావాలని అడిగారు. ఫోన్ ఇవ్వగానే వారు పారిపోయేందుకు ప్రయత్నించారు. వారిని అడ్డుకునేందుకు జాషువా ప్రయత్నించగా కత్తితో దాడి చేశారు. హాస్టల్‌లో ఉంటున్న విద్యార్థులు వచ్చి ఆగంతుకులను పట్టుకొని పోలీసులకు అప్పగించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి

బర్కత్‌పుర, జూన్ 2 (ఆంధ్రజ్యోతి): రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందాడు. కాచిగూడ రైల్వే పీఎస్ సీఐ ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం.. శివరాంపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో 35 ఏళ్ల వయసు గల వ్యక్తి ఆదివారం మధ్యాహ్నం పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొట్టింది. తీవ్రంగా గాయపడిన అతడు అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



మల్కాజిగిరి లోక్‌సభ బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ అత్యధిక మెజారిటీతో గెలవాలని కోరుతూ ఆదివారం సికింద్రాబాద్ గణపతి ఆలయంలో గణపతికి ఆలయ మాజీ చైర్మన్ పిట్ల నాగేష్ ముదిరాజ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

- మారేడుపల్లి,ఆంధ్రజ్యోతి

తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరుల పాత్ర కీలకం

చిక్కడపల్లి, జూన్ 2 (ఆంధ్రజ్యోతి): ప్రత్యేకతెలంగాణ రాష్ట్ర సాధనలో అమరుల పాత్ర కీలకమని బీఆర్ఎస్ యువజన విభాగంరాష్ట్ర నేత ముఠా జైసింహ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం రాత్రి అశోక్‌నగర్ క్రాస్‌రోడ్‌లోని ప్రముఖ స్వాతంత్ర్యసమరయోధుడు కొండాలక్ష్మణ్ బాపూజీ విగ్రహంవద్ద కొవ్వొత్తులువెలిగించి అమరులకు నివాళులర్పించారు. అమరుల త్యాగాలతోనే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భవించిందని జైసింహ ఈసందర్భంగా అన్నారు. 1200 మంది బలిదానాలతోనే దిగివచ్చిన అప్పటి కేంద్రప్రభుత్వం తెలంగాణ ఇచ్చిందన్నారు. అమరుల ఆశయసాధనకు బీఆర్ఎస్ నిరంతరం శ్రమిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గాంధీనగర్ డివిజన్ అధ్యక్షుడు ముడారపు రాకేష్‌కుమార్, నేతలు బోనం ఊర్మిళ, శ్రీకాంత్, టి.సంజీవ్‌కుమార్, ఎయిర్‌టెల్‌రాజు, పున్న సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

గంజాయి తరలిస్తున్న వ్యక్తి అరెస్టు

రెజిమెంటల్‌బజార్, జూన్ 2 (ఆంధ్రజ్యోతి): గంజాయి తరలిస్తున్న వ్యక్తిని మార్కెట్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆదివారం ఒడిశా గజపతి ప్రాంతానికి చెందిన కురుష్‌పైకా 22 కిలోల గంజాయి తరలిస్తుండగా మార్కెట్ పోలీసులు పట్టుకున్నారు. రైల్లో నగరానికి తీసుకొచ్చినట్లు పోలీసులకు తెలిపాడు.

భార్య కాపురానికి రాలేదని భర్త ఆత్మహత్య

యూసుఫ్‌గూడ, జూన్ 2 (ఆంధ్రజ్యోతి): భార్య కాపురానికి రాలేదని మనస్తాపం చెందిన ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. మధురానగర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రహ్మత్‌నగర్ సంతోష్‌గిరి ప్రాంతానికి చెందిన షేక్ షరీఫ్‌కు బోరబండ నివాసి తబసుమ్‌తో తొమ్మిదేళ్ల క్రితం వివాహం అయింది. వీరికి ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. షరీఫ్ మద్యం తాగి భార్య, పిల్లలను తరచూ కొడుతున్నాడు. దీంతో భార్య ఇటీవల పిల్లలను తీసుకొని పుట్టింటికి వెళ్లింది. షరీఫ్ శనివారం రాత్రి భార్యకు వాట్సాప్‌లో ఇంటికి రావాలని, రాకపోతే ఆత్మహత్య చేసుకుంటానని, రేపు నేను కనిపించనని మెసేజ్ పెట్టాడు. అర్ధరాత్రి ఫ్యాన్‌కు ఉరేసుకున్నాడు. ఆదివారం మధ్యాహ్నం తల్లి షమీమ్ అతడి గదికి వెళ్లి చూడగా ఫ్యాన్‌కు వేలాడుతూ ఉండడంతో చుట్టుపక్కల వారి సహాయంతో కిందకు దించారు. షమీమ్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మండి బిర్యాని వికటించి ఆరుగురికి తీవ్ర అస్వస్థత

ఘట్‌కేసర్ రూరల్, జూన్ 2 (ఆంధ్రజ్యోతి): మండి బిర్యాని తిని ఆరుగురు తీవ్ర అస్వస్థతకు గురైన సంఘటన ఘట్‌కేసర్ పోలీసుస్టేషన్ పరిధిలో జరిగింది. సీఐ ఎస్. సైదులు తెలిపిన వివరాల ప్రకారం... సంగారెడ్డి జిల్లా, నర్సాపూర్‌కు చెందిన మద్యటి ఉషారాణి.. మరో 8 మంది బంధువులతో కలిసి గత నెల 31న యాదాద్రి-భువనగిరి జిల్లాలోని స్వర్ణగిరి దేవాలయానికి వెళ్లారు. దర్శనం పూర్తయ్యాక రాత్రి 10 గంటలకు కారులో ఇంటికి తిరుగు ప్రయాణమయ్యారు. ఘట్‌కేసర్‌లో రాత్రి భోజనం కోసం అరేబియన్ మండిలో బిర్యాని తినడానికి వచ్చారు. 9 మందిలో ఉషారాణి, చందు, మహేష్, రేణుక, అశోక్, మౌనికలు మండిలో బిర్యాని తినగా మిగతా ముగ్గురు భోజనం చేయలేదు. అనంతరం నర్సాపూర్‌లోని ఇంటికి వెళ్ళిన కొద్దిసేపటికి మండి బిర్యాని తిన్న ఆరుమందికి వాంతులు, విరేచనాలు వచ్చి తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. చికిత్స నిమిత్తం సంగారెడ్డిలోని ప్రభుత్వ ఆస్పత్రిలో చేరగా కల్తీ ఆహారం తీసుకోవడం వల్లే అస్వస్థతకు గురైనట్లు వైద్యులు ధ్రువీకరించారు. దీంతో ఆదివారం ఉషారాణి తండ్రి నర్సింహ్మాచారి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కల్తీ ఆహారం విక్రయిస్తున్న అరేబియన్ మండి యజమానిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం



బోయినపల్లి కంటోన్మెంట్ ఒకటవ వార్డులో గల తెలంగాణతల్లి విగ్రహానికి నివాళులర్పిస్తున్న కంటోన్మెంట్‌లోని వివిధ పార్టీల నాయకులు

తెలంగాణ అవతరణ దినోత్సవాన్ని సికింద్రాబాద్, కంటోన్మెంట్, సనత్‌నగర్ పరిధిలో ఘనంగా నిర్వహించారు. సికింద్రాబాద్ జ్యుడీషియల్ అకాడమీ కార్యాలయంలో అకాడమీ డైరెక్టర్ జెండాను ఆవిష్కరించారు. సివిల్ కోర్టులో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జాతీయ జెండాను ఆవిష్కరించారు. కాంగ్రెస్ నాయకులు జంపనప్రతాప్, ముప్పిడి మధుకర్‌ల ఆధ్వర్యంలో న్యూబోయినపల్లి ప్లే గ్రౌండ్ వద్ద ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి పలువురు ఉద్యమకారులు పూలమాలలు వేశారు. టీడీపీ మల్కాజ్‌గిరి సెగ్మెంట్ ప్రధానకార్యదర్శి గౌరీశంకర్ యాదవ్, సికింద్రాబాద్ క్లాక్‌టవర్ వద్ద గల అమరవీరుల స్తూపం వద్ద నివాళులు ఆర్పించారు. టీడీపీ నాయకులు పాల్గొన్నారు. కార్ఖానాలోని కనెక్ట్ క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన వేడుకల్లో కంటోన్మెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి జి.నివేదిత జాతీయ జెండాను ఆవిష్కరించారు. వివిధ రాజకీయ నాయకులు ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు.

- సికింద్రాబాద్, కంటోన్మెంట్, సనత్‌నగర్ జోన్ బృందం



జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న సికింద్రాబాద్‌లోని జ్యుడీషియల్ అకాడమీ డైరెక్టర్ డాక్టర్ ఎం.రాజేందర్, అకాడమీ ఉద్యోగులు



సికింద్రాబాద్ సివిల్ కోర్టులో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వై.వసంత్ కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. వేడుకల్లో సికింద్రాబాద్ కోర్టు అదనపు చీఫ్ న్యాయమూర్తి ఎ.వీరయ్యతో పాటు ఉపాధ్యక్షుడు టీవీ. రమణ, ప్రధాన కార్యదర్శి సుశీల్ కుమార్, న్యాయవాది పుష్పలత, కార్యవర్గ సభ్యులు సౌమ్య, హిమవర్ష, గోలి దేవేందర్, కొమురయ్య, అన్నపూర్ణ పాల్గొన్నారు.



టీడీపీ మల్కాజ్‌గిరి సెగ్మెంట్ ప్రధానకార్యదర్శి గౌరీశంకర్ యాదవ్, సికింద్రాబాద్ క్లాక్‌టవర్ అమరవీరుల స్తూపం వద్ద నివాళులు అర్పించారు.



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న కంటోన్మెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి జి.నివేదిత



టీజీఎస్పీడీసీఎల్ సికింద్రాబాద్ ఎస్ఈ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న మెట్రోజోన్ ఎస్ఈ నర్సింహస్వామి



సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రిలో సూపరింటెండెంట్ ప్రొఫెసర్ రాజారావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో గాంధీ ఆస్పత్రి వివిధ విభాగాధిపతుల ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, సిబ్బంది, నర్సులు పాల్గొన్నారు.



చిలకలగూడలో పార్కు వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న సాయిబాబా సమేత బాలాంజనేయస్వామి ఆలయ చైర్మన్ నాగులూరి సాయిబాబా తదితరులు



బౌద్ధనగర్‌లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో స్థానిక కార్పొరేటర్ కంది శైలజ తదితరులు



హైదరాబాద్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. సికింద్రాబాద్‌లోని కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో డీఎం అండ్ హెచ్ఓ డాక్టర్ వెంకటి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



బీజేపీ జిల్లా కార్యదర్శి మల్లికంటి వీరన్న ఆధ్వర్యంలో తార్నాక చౌరాస్తాలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న బీజేపీ నాయకులు, కార్యకర్తలు



సీతాఫల్‌మండిలో బీజేపీ అధ్యక్షుడు అంబాల రాజేశ్వరరావు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో బీజేపీ ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి, ఉపాధ్యక్షుడు రాచమల్ల కృష్ణమూర్తి తదితరులు

చేపమందు పంపిణీకి పూర్తి సహకారం

● మనీష్ అగర్వాల్

రాంగోపాల్‌పేట్, జూన్ 2 (ఆంధ్రజ్యోతి): జూన్ 8న నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో బత్తిన కుటుంబ సభ్యులచే చేపమందు పంపిణీ కార్యక్రమానికి అగర్వాల్ సమాజ్ తరపున పూర్తి సహకారం ఉంటుందని అగర్వాల్ సమాజ్ రాష్ట్ర అధ్యక్షులు మనీష్ అగర్వాల్ హామీ ఇచ్చారు. ఆదివారం సికింద్రాబాద్ ప్యారడైజ్ వద్ద గల అగర్వాల్ సమాజ్ బాంకెట్ హాల్‌లో వార్షిక సర్వసభ్య సమావేశం జరిగింది. సమావేశంలో అధ్యక్షులు మనీష్ అగర్వాల్ మాట్లాడుతూ చేప మందు పంపిణీ కార్యక్రమంలో అగర్వాల్ సమాజ్ తరపున ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తునట్లు వివరించారు. చేపమందు పంపిణీ జరిగే రెండు రోజులపాటు చేపమందు స్వీకరించడానికి వచ్చే ప్రజలకు భోజన సదుపాయాలను కల్పిస్తున్నట్లు, సమాజ్‌కు చెందిన 85 శాఖల నుంచి 400 మంది వాలంటీర్లు ఇందుకు కృషి చేయనున్నట్లు తెలిపారు. దేశం నలుమూలల నుంచి వచ్చే ప్రజల కోసం రైల్వే స్టేషన్‌ల నుంచి, బస్ స్టేషన్‌ల నుంచి పికప్, డ్రాప్ సౌకర్యాలను కూడా ఏర్పాటు నిర్వహించనున్నామన్నారు. సమావేశంలో ముందుగా అగ్రసేన్ మహారాజ్ పూజలు నిర్వహించారు. అనంతరం గౌరవ కార్యదర్శి కపూర్ చంద్ గుప్తా గత సంవత్సర కాలంగా అగర్వాల్ సమాజ్ నిర్వహించిన సేవా కార్యక్రమాల గురించి వివరించారు. కోశాధికారి నవీన్ అగర్వాల్ సమాజ్ యొక్క లావాదేవిల గురించి సభ్యులకు వివరించారు. ఈ సందర్భంగా ఎన్నికలలో ఓటింగ్ శాతాన్ని పెంచాలనే సదుద్దేశంతో అగర్వాల్ సమాజం నిర్వహించే 'ఓట్ కరో' కార్యక్రమంలో భాగంగా ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికలలో



బత్తిన కుటుబ సభ్యులను సత్కరిస్తున్న సమాజ్ సభ్యులు

తమ ఓటు హక్కును వినియోగించుకున్న ఆరుగురి పేర్లను డ్రా ద్వారా ఎన్నుకుని వారికి పది గ్రాముల వెండి డాలర్లను ప్రోత్సాహక బహుమతిగా అందజేసి సత్కరించారు. అనంతరం సమావేశంలో పాల్గొన్న బత్తిన కుటుంబ సభ్యులను ఘనంగా సత్కరించారు. సమావేశంలో ఉపాధ్యక్షులు పురుషోత్తమ్ అగర్వాల్, సంయుక్త కార్యదర్శి కంచన్ అగర్వాల్, ఇంట్రీమ్ పాస్ట్ ప్రెసిడెంట్ అంజనీ కుమార్, హాల్ చైర్మన్ రాకేష్ అగర్వాల్, పౌర సంబంధాల అధికారి అజయ్ కుమార్ అగర్వాల్‌లతో పాటు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 85 శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.



కంటోన్మెంట్ వేసవి శిక్షణా శిబిరం ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న అంతర్జాతీయ వెటరన్ క్రీడాకారుడు, జాతీయ మాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మర్రిలక్ష్మారెడ్డి, తెలంగాణ అసోసియేషన్ చైర్మన్ జంపన ప్రతాప్

క్రీడల్లో రాణించేందుకే వేసవి శిక్షణా శిబిరాలు

బోయినపల్లి, జూన్ 2 (ఆంధ్రజ్యోతి): క్రీడల్లో రాణించేందుకే వేసవి శిక్షణా శిబిరాలు ఉపయోగపడతాయని క్రీడా శిక్షణ శిబిరాలను క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని అంతర్జాతీయ వెటరన్ క్రీడాకారుడు, జాతీయ మాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, హైదరాబాద్ సైక్లింగ్ అసోసియేషన్ చైర్మన్ మర్రి లక్ష్మణ్‌రెడ్డి పేర్కొన్నారు. కంటోన్మెంట్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జంపన ప్రతాప్ సహకారంతో వివిధ క్రీడలలో కంటోన్మెంట్ ప్లేగ్రౌండ్ బోయినపల్లిలో 30రోజులపాటు నిర్వహించిన ఉచిత వేసవి శిక్షణా శిబిరం ఆదివారం ముగిసింది. ఈ ముగింపు కార్యక్రమానికి కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు, తెలంగాణ అసోసియేషన్ చైర్మన్ జంపన ప్రతాప్‌తో కలిసి అంతర్జాతీయ వెటరన్ క్రీడాకారుడు జాతీయ మాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, హైదరాబాద్ సైక్లింగ్ అసోసియేషన్ చైర్మన్ మర్రి లక్ష్మణ్‌రెడ్డి ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ క్రీడల్లో శిక్షణ పొందిన క్రీడాకారులను అభినందించారు. అనంతరం ధృవీకరణ పత్రాలు, టీ షర్టులను అందజేశారు. ఈ సందర్భంగా జంపనప్రతాప్ మాట్లాడుతూ గతంలో బోయిన్‌పల్లి క్రీడామైదానాన్ని కబ్జా చేసేందుకు అనేక మంది ప్రయత్నించారని, తనతోపాటు స్పోర్ట్స్ అసోసియేషన్‌కు చెందిన సభ్యులతో పాటు స్థానికంగా ఉన్న బస్తీపెద్దలు, నాయకులు అందరం కలిసి కబ్జాలను అడ్డుకని మైదానాన్ని కాపాడుకున్నామన్నారు. ప్రభుకుమార్ గౌడ్, మునిరాజ్, విఠల్‌రెడ్డి, సుభాష్ అగర్వాల్, శ్రీనివాస్, భరత్, కుస్తీ కోచ్ సాయిబాబా యాదవ్, ముప్పిడి మధుకర్, మాలాద్రి, యాదగిరి, షకీబ్, సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



చెస్ టోర్నమెంట్‌లో గెలుపొందిన విజేతలు

ఆల్ ఇండియా చెస్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు

ఉప్పల్, జూన్ 2 (ఆంధ్రజ్యోతి): ఆల్ ఇండియా మెగా ఓపెన్, అండర్ 15 చెస్ టోర్నమెంట్‌లో గెలుపొందిన వారికి బహుతులు అందజేశారు. వారస్ చెస్ అకాడమి ఆధ్వర్యంలో సికింద్రాబాద్‌లో గుజరాతీ సేవమండల్‌లో ఆదివారం ముగిసిన రెండు రోజుల జాతీయ స్థాయి టోర్నమెంట్‌లో భరత్‌కుమార్‌రెడ్డి ఓపెన్ కేటగిరీలో, అండర్ 15 విభాగంలో తాళ్ల నిశ్చల్ చాంపియన్‌షిప్‌ను సాధించారు. ఈ పోటీల్లో దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి అండర్ 15 విభాగంలో 282, ఓపెన్ కేటగిరీలో 185 మంది పాల్గొన్నారు. వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు రూ. 2లక్షల నగదు బహుమతులు అందజేశారు.

పరేడ్‌గ్రౌండ్‌లో రాష్ట్ర ఆవిర్భావ వేడుకల దృశ్యాలు







ఆవిర్భావ వేడుకల్లో ప్రసంగిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి





హాజరైన ప్రజలు



హాజరైన ప్రముఖులు